

## నేటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో
# మహిళలకు ఉచిత ప్రయాణం

కంటోన్మెంట్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం చేయవచ్చని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహా లక్ష్మీ పథకం కింద శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్స్ నగరంలోని సిటీ ఆర్డినరీ, మెట్రో బస్సుల్లో ప్రయాణం చేయవచ్చని ఆర్టీసి ఉన్నతాధికారులు తెలిపారు. అదే విధంగా వివిధ జిల్లాల్లో ప్రయాణం చేయడానికి పల్లే వెలుగు ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణం చేయవచ్చు. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని వివిధ గ్రామాలు, మండలాల్లో ప్రయాణం చేయవచ్చు. డిలక్స్, సూపర్ లగ్జరీ, ఏసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయడానికి వీలులేదు. మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణం చేసే ముందు విధులు నిర్వహిస్తున్న కండక్టర్‌కు ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ వంటి ఏదైనా గుర్తింపు కార్డు చూపించాలని కంటోన్మెంట్ డిపో మేనేజర్ ఎల్.రాంమోహన్ తెలిపారు.

## స్పౌజ్ బదలీలు చేపట్టాలి
### ప్రజా దర్బార్‌లో మంత్రి సీతక్కకు విజ్ఞప్తి

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఆశాస్త్రీయమైన జివో నెంబరు 317 వల్ల ఉద్యోగులైన భార్యభర్తలు వివిధ జిల్లాలకు బదిలీ చేయడం వల్ల ఆనేక ఇబ్బందులకు గుర్రైనారని తక్షణమే న్యాయం చేయాలని స్పౌజ్ ఫోరం నూతన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ప్రజా భవన్‌లో బాధితులు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ 317 జివో వల్ల భార్య ఒక చోట, భర్త మరొకచోట, పిల్లలు ఇంకోకచోట, తల్లిదండ్రులు వేరేచోట నివసిస్తూ ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత జనవరి మాసంలో నాటి ప్రభుత్వం కేవలం 615 స్కూల్ అసిస్టెంట్ స్పౌజ్ బదిలీలను చేపట్టిందని, మిగిలిన 1500 మంది ఎస్‌జిటి, భాషాపండితులు, పిఈటిలు, మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్ బదిలీలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల నుంచి ఉద్యో గులు, పిల్లలు, కుటుంబ సభ్యులు ధర్నాలు, ర్యాలీలు నిర్వహించిన గత ప్రభుత్వం పట్టిం చుకోలేదని వారు ఆరోపించారు. తమ సమస్యను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళాలని వారు మంత్రి సీతక్కను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు త్రివేణి, నరేష్, వివేక్, రామకృష్ణ, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 19న చలో ఢిల్లీ



సమావేశంలో మాట్లాడుతున్న వంగపల్లి శ్రీనివాస్

తార్నాక, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఈ నెల 19న ఛలో ఢిల్లి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఒ.యూ టెక్నాలజీ కాలేజ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథులుగా హాజరైన వంగపల్లి మాట్లాడుతూ బిజెపి మెడలు వంచి ఎస్సీ వర్గీకరణ సాధించే దిశగా మాదిగలంతా సిద్దపడాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామిని ప్రధానమంత్రి మోది నిలబెట్టుకోవాలని కోరారు. వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాటతప్పిన ప్రధాని మోడి కమీటిల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లో జరిగిన సభలో మోది స్పష్టత ఇవ్వకుండా ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని దాట వేస్తున్నారని మండిపడ్డారు. లోకూర్ కమీషన్, రామచంద్ర కమీషన్, ఉషామెహరా కమీషన్ స్పష్టంగా ఎస్సీ వర్గీకరణ అంశంపై నివేదిక ఇచ్చినప్పటికి వాటిని పరిగణలోకి తీసుకోకుండా బిజేపీ కావాలనే మాదిగలను మోసం చేస్తుందన్నారు. ఇప్పటికైనా పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును పెట్టి బిజెపి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. మాదిగల చిరకాల వాంఛను సాధించేందుకు ఈ నెల 19న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామని దర్నాను విజయవంతం చేసేందుకు మాదిగలు కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మంత్రి వర్గంలో మాదిగలకు మొండి చేయి చూపిందని వంగపల్లి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు డా. మీసాల మల్లేష్, చితకమర్ గణేష్, బంగారు శ్రీను, బల్గర్ హుస్సేన్, యాదగిరి, మోహన్, పందుల సంజీవ, డప్పు శివరాజ్, వాప కృష్ణ, వేణుగోపాల్, కొల్లూరి వెంకట్, వరిగడ్డి చందు, జన్నారపు జీవన్, ధర్మారావు, శ్రీకాంత్, ఎల్ నాగరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు, నియోజక వర్గం ఇంచార్జిలు పాల్గొన్నారు.

## వైద్యుల మధ్య విజ్ఞాన మార్పిడి అవసరం
### బసవతారకం సిఈఓ డా.ఆర్.వి ప్రభాకర్‌రావు




కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రభాకర్‌రావు, టిఎస్‌రావు, ఈశ్వరమూర్తి


హైదరాబాద్, డిసెంబరు 8,ప్రభాతవార్త: నియమిత సమయంలో రోగులకు సేవలు అందిస్తున్న వైద్యుల మధ్య విజ్ఞాన మార్పిడి ఎంతో అవసరమని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి సిఈఓ డా.ఆర్.వి ప్రభాకర్ రావు అన్నారు. ఈమేరకు శుక్రవారం రీసర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గ్యాస్ట్రో ఎండోస్కోపిక్ సర్జన్స్‌తో కలిసి మూడురోజులపాటు నిర్వహిస్తున్న ఫెలోషిప్ ఇన్ ఆడ్వాన్స్‌డ్ లాప్రోస్కోపిక్ అంకాలజీ -2023ను ఆయన ప్రారంభించారు. దీనికి దేశవ్యాప్తంగా పలురాష్ట్రాల నుంచి వందమందికి పైగా సర్జన్స్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ వైద్యులు తమ అనుభవాలు ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా కొత్త పరిజ్ఞానంతో పాటు సరికొత్త టెక్నిక్‌లను అవగాహన చేసుకోవడానికి వీలవుతుందన్నారు. తద్వారా తాము చికిత్స అందించే రోగులకు మరింత మెరుగైన చికిత్స అందించడానికి వీలవుతుందని చెప్పారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఈకాన్ఫరెన్స్‌లో అనుభవాలు నేర్పించే పాఠాలు డాక్టర్లకు ఉపయోగపడుతాయని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డా.టిఎస్‌రావు, ఐఎజిఈఎస్ అధ్యక్షులు ఈశ్వర మూర్తి, అనిల్ పెరూర్, డా.కల్పనా రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో చాతుర్మాస్య ముగింపు పూజలు

కొడంగల్, డిసెంబర్ 8ప్రభాతవార్త : కొడంగల్ అధ్యాత్మిక,ధార్మిక సేవా సమితి అద్వర్యంలో చాతుర్మాస ముగింపు పూజలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు.పట్టణంలోని సన్‌సిటీ కాలనీలో మంచాల పాండురంగయ్య నివాసంలో గురువారం రాత్రి అత్యంత భక్తిశ్రద్దలతో చాతుర్మాస ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు.అత్యాత్మిక ధార్మిక సేవా సమితి అద్వర్యంలో అషాడ శుద్ద ఏకాదశి మొదలు కార్తీక శుద్ద ఏకాదశి వరకు నాలుగు నెలల పాటు ప్రతి గురువారం రాత్రి భజన కార్యక్రమాలు నిర్వహించారు.ముగింపు వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి శ్రీకృష్ణ విశ్వరూపం చిత్రపటానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కాలనీలోని మహిళలు లలితా సహస్ర నామ పారాయణం అనంతరం అధ్యాత్మిక ధార్మిక సేవా సమితి అద్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించారు.హనుమాన్ చాలీసా,భగవద్గీత 12వ అధ్యాయం పారాయణం,ప్రవచనాలు అందించారు.

## ఘనంగా భూలక్ష్మీ దేవి అమ్మవారి బోనాల ఊరేగింపు

కొడంగల్, డిసెంబర్ 8ప్రభాతవార్త : భక్తుల కొంగుబంగారంగా నిలుస్తు భక్తుల కోర్కెలు తీరుస్తు ఇలవేల్పుగా వెలుగొందుతున్న భూలక్ష్మీ దేవి అమ్మవారికి మహిళలు భోనాల ఊరేగింపు నిర్వహించారు.పట్టణంలోని వడ్డర్‌గల్లీలో కొలువైన అమ్మవారికి కాలనీ మహిళలు భక్తి శ్రద్దలతో ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకొని డప్పు చప్పుళ్ళతో అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు.అనంతరం అమ్మవారి ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# హైదరాబాద్ వార్త

# సమస్యలతో నగరం స్వాగతం

### గ్రేటర్‌లో దెబ్బతిన్న కాంగ్రెస్ ✦ కొత్త సిఎం రేవంత్‌రెడ్డి ఏం చేయబోతున్నారో!










**కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, మేనిఫెస్టోలోని అన్ని అంశాలను అమలు చేయడంతో పాటు నగర మేనిఫెస్టోకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. ప్రధానంగా నగరంలో ట్రాఫిక్ చిక్కులు తగ్గించడం,నాలా సమస్యలు తీరాలని, ప్రజారవాణా పెరగాలి, సొంతింటి కల నెరవేరాలి, నడక దారులుండాలి, మెట్రో విస్తరించాలని, నిరుద్యోగులకు హాస్టళ్ళు ఉండాలి, పురోగతిలోని పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఉంది.**



హైదరాబాద్ డిసెంబరు 8 ప్రభాతవార్త : నూతనంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో హైదరాబాద్ నగర ఎదుర్కొంటున్న సమస్యలతో స్వాగతం పలుకుతున్నారు. దాదాపు పద్దేళ్ళ పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నగరంలో వివిధ ప్రాంతాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అమలు చేయకపోవడంతో ఈ ప్రాంత ప్రజల్లో పెద్దగా వ్యతిరేకత లేదు. గ్రేటర్ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 16 స్థానాల్లో తిరిగి ఆ పార్టీ అభ్యర్థులనే ప్రజలు గెలిపించారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్‌కంటే భిన్నంగా కొత్త ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. బిఆర్ఎస్ పట్టించుకోని అంశాలను, చేయని మనుల్నిచేయాల్సి ఉంది. మరోవైపు అది చేపట్టిన పనుల్ని కొనసాగించాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలినన రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాల్సి ఉన్నందున వాటిని అమలు చేస్తూనే, మరోవైపు నగరానికి కొన్ని పనుల్ని ప్రాధాన్యతతో త్వరితంగా పూర్తి చేయాల్సి ఉంది. నగర ప్రజలు కోరుకుంటున్న ప్రాధాన్యతాంశాల్లో

కూడా నాలాలున్నాయి. వాటి ఆధునీకరరణను సత్వరమే పూర్తి చేసి వరద సమస్యల నుంచి గట్టెక్కించాలి, ఈ సమస్య పరిష్కారానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎస్ఎన్‌డిపి కింద పనులు చేపట్టినా త్వరితగతిన పూర్తి చేయలేదు. వీటితో పాటు గ్రేటర్ పరిధిలోని 185 చెరువుల్ని పునరుద్దరిస్తేనే సమస్య పరిష్కారమవుతుంది. ఎస్ఎన్‌డిపి పనులే కొనసాగిస్తారో లేక కొత్త పథకం చేపడుతారో తెలియదు. ఏం చేసినా ప్రజలకు కావాల్సింది సమస్య పరిష్కారం. ప్రశ్నించే గొంతుగానే కాకుండా క్షేత్రస్థాయి సమస్యలు కూడా తెలిసి ఉండడంతో నగర ప్రజలు తమ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించగలదని ఆశాపడుతున్నారు.

ప్రధానంగా మూసీనదీ ప్రక్షాళన, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఉస్మానియా ఆసుపత్రిని అభివృద్ధిచేయడం వంటివి ప్రధానంగా ఉన్నాయి. వీటితో పాటు నగరంలో ఎన్ని ఫ్లైఓవర్లు నిర్మించినా, మెట్రో అందుబాటులోకి వచ్చినా ట్రాఫిక్ చిక్కులు ఇంకా తీరలేదు. వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది. మెట్రో రైళ్ళలో ప్రయాణించే వారికి 'సెట్విన్' బస్సుల ద్వారా లాస్ట్‌మైల్ కనెక్టివిటీ పెంచాలి. మెట్రోమార్గాన్ని నగరం నలువైపులా విస్తరించడంతో పాటు శంషాబాద్, హయత్‌నగర్, యాదాద్రి దాకా పొడంగిచాలి. ప్రధాన రహదారుల నిర్వహణ పర్వాలేకపోయినప్పటికీ, అంతర్గత రోడ్ల పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. అన్ని కాలనీలు, బస్తీలకు మంచి రోడ్లు ఉండాలి. గ్రేటర్‌లో ఇళ్ళ కోసం దరఖాస్తు చేసుకున్న వారు సుమారు 7 లక్షల మంది ఉన్నారు. దరఖాస్తు చేసుకుని వారూ ఎందరో ఉన్నారు. నగరంలోని పేదల అతి పెద్ద సమస్య ఇది. వారి సంపాదనలో సగం ఇంటి అద్దెలకే పోతోంది. ఈ అంశానికి ప్రాధాన్యతనిచ్చి పేదల కలలు సాకారం చేయాలి, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలివ్వాలి. ఉద్యోగాల కల్పన ఖచ్చితంగా అమలు చేయాలి. కోచింగ్‌ల కోసం జిల్లాల నుంచి వచ్చి ఎందరో నిరుద్యోగులు హాస్టళ్ళ ఫీజులు భరించలేకపోతున్నారు. ఉచితంగా లేదా తక్కువ అద్దెలతో వారి కోసం కొన్ని హాస్టళ్ళు నిర్మించాలి. పనుల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా యాప్స్ ద్వారానే స్టేటస్‌ను తెలుసుకునేలా, పనిచేయని అధికారులపై చర్యలు తీసుకునేలా సాంకేతిక విధానాలు అమలు చేయాలి. ఇటీవల ఏర్పాటైన వార్డు కార్యాలయాలు సవ్యంగా పనిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలి.

## నార్సింగి ప్రభుత్వ ఆసుపత్రిని
# సందర్శించిన అమెరికా వైద్యబృందం



నార్సింగిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హైరిస్క్‌ప్రెగ్నెన్సీ ఓరియంటేషన్‌లో పాల్గొన్న అమెరికా వైద్య బృందం

నార్సింగి, డిసెంబర్ 8 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా గండిపేట మండలంలో ఉన్న నార్సింగి ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం అమెరికా వైద్యుల బృందం సందర్శించింది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావ్ రాజేంద్రనగర్ డివిజన్ స్టాఫ్‌కు నైపుణ్యతను పెంచడంపై రివ్యూ మీటింగ్‌ను నిర్వహించారు. ఈ సమావేశానికి అమెరికా వైద్య బృందం ప్రతినిధులు హాజరై ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతలు, సాధారణ రోగులకు అందుతున్న వైద్య చికిత్సలపై, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు, ల్యాబ్ తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వెంకటేశ్వర్‌రావ్ మాట్లాడుతూ వైద్య శాస్త్రంలో రోజు రోజుకు కొత్త కొత్త ఆవిష్కరణలు అందుబాటులోకి వస్తుంటాయని, ఎప్పటికప్పుడు కొత్త వైద్య విదానాలను ఒంట బట్టించుకొని, రోగులకు సత్వర సేవలు చేయడంపై వైద్య బృందం ప్రత్యేక శ్రద్దలు పెట్టాలన్నారు. వైద్యులు నిత్య విద్యార్థిగా ఉంటేనే కొత్త కొత్త వ్యాధులను గుర్తించడం, సరైన మందులు అందించడంలో సఫలం అవుతారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు డబ్బులు లేని, దినసరి కూలీలు, నిర్భాగ్యులు వస్తుంటారని, వారికి మెరుగైన వైద్యంను అందించినప్పుడే మనం నిజమైన వైద్యులం అవుతామని, డబ్బులు సంపాదించడానికే వైద్యం చేసానంటే అది వ్యాపారం అవుతుందని, సేవ కాదన్నారు. వైద్యులు, సిబ్బంది అంతా కలిసి మన ఆసుపత్రులకు వచ్చే రోగికి మెరుగైన వైద్యంను అందించి, జబ్బులు నయం అయ్యేలా కృషి చేయాలన్నారు. డెలివరీల సమయంలో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, తల్లి, బిడ్డలు ఇద్దరి ప్రాణాలను కాపాడేలా చూడాలని జిల్లా వైద్యాధికారి ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్ సృజన, డాక్టర్ పద్మ, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## కె.వి.రమణాచారి మోకాలికి శస్త్రచికిత్స



నాంపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు పూర్వ ఛైర్మన్, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి ఎడమకాలు మోకాలికి నగరంలోని ఒక ప్రముఖ ఆస్పత్రిలో శస్త్రచికిత్స జరిగింది. గత 15రోజులుగా తీవ్ర మోకాలి నొప్పులతో బాధపడుతున్న ఆయన డాక్టర్ల వద్ద పరీక్షలు చేయించుకోగా రెండు మోకాళ్లకు వెంటనే శస్త్రచికిత్స చేసుకోవాలని సూచించినట్లు, వారి సలహా మేరకు 7వ గురువారం ఉదయం ఎడమకాలు మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్నారు. శస్త్రచికిత్స విజయవంతంగా జరిగినట్లు, ప్రస్తుతం ఆయన ఆరోగ్యపరిస్థితి మెరుగ్గానే ఉన్నట్లు, 3రోజులపాటు ఆస్పత్రిలో ఉంచి చికిత్స అందించిన అనంతరం డిశ్చార్జ్ చేయనున్నట్లు, కనీసం నెలరోజుల ఫిజియోథెరఫీ చేయించుకొంటూ పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సూచించినట్లు తెలిపారు.

## మద్యం సేవించి షవర్మా తిన్న వ్యక్తి మృతి

అల్వాల్, డిసెంబరు 8 ప్రభాతవార్త: మద్యం సేవించి షవర్మా తిన్న వ్యక్తి ఊపిరి ఆడక చనిపోయిన సంఘటన అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. మధ్యప్రదేశ్‌కు చెందిన సునీల్ సింగ్(40) అల్వాల్ రామ్‌నగర్‌లో నివాసం ఉంటూ రోజువారీ కూలిగా జీవనం సాగిస్తున్నాడు. గురువారం రాత్రి లోతుకుంట దుర్గా వైన్స్‌లో స్నేహితుడు వీరేశ్‌తో కలిసి మద్యం సేవించాడు. మద్యం సేవించిన అనంతరం పక్కనే ఉన్న దుకాణం నుంచి శవర్మా కొనుగోలు చేసి తింటుండగానే ఊపిరి ఆడడం కష్టతరంగా మారింది. స్నేహితుడి పరిస్థితిని గమణించిన వీరేశ్ మంచినీళ్ళు కోసం వెళ్ళి తిరిగి వచ్చే సరికి సునీల్ సింగ్ చని పోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మల్కాజిగిరి కార్పొరేటర్లకు బెదిరింపు కాల్స్

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఫోన్ నుంచి కాల్స్**

**స్పూఫింగ్ టెక్నాలజీతో గుర్తు తెలియని వ్యక్తి బూతుల పదాలు**

**రాచకొండ సిపికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే**



సిపికి ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

అల్వాల్, డిసెంబరు 8 ప్రభాతవార్త: మల్కాజిగిరి నియోజకవర్గం బిఆర్ఎస్ కార్పొరేటర్లు ప్రజా ప్రతినిధులకు బెదిరింపు కాల్స్ కలకలం రేపాయి. ఇక్కడ వింత ఏమిటంటే బెదిరింపు కాల్స్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ ఫోన్ నుంచి రావడం. విషయాన్ని కార్పొరేటర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్ళిన నేపథ్యంలో ఆయన ఆశ్చర్యానికి గురయ్యారు. శుక్రవారం మల్కాజిగిరి సర్కిల్‌కు చెందిన ముగ్గురు, అల్వాల్ సర్కిల్ కార్పొరేటర్లు ఇద్దరితో పాటుగా పలువురు నేతలు కార్యకర్తలకు కాల్స్ వచ్చాయి. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్ భర్త అనీల్ కిషోర్‌కు, నేరేడ్‌మెట్ కార్పొరేటర్ భర్త ఉపేందర్ రెడ్డి, గౌతంనగర్ కార్పొరేటర్ భర్త రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌లకు చంపేస్తామంటూనే రాయలేని భాషలో దుర్భాలాడడం జరిగింది. స్పూఫింగ్ టెక్నాలజీని ఉపయోగించి ఎమ్మెల్యే ఫోన్‌కు కనెక్ట్ అయ్యి దుండగుడు బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. స్పూఫింగ్ టెక్నాలజీని భారతదేశంలో గతంలోనే బ్యాన్ చేయడం విశేషం. ఇంటి నుంచి బయటకి వస్తే ఖతం చేస్తానని ఆ వ్యక్తి హెచ్చరించాడు. కుటుంబ సభ్యులు ఎవరిని వదలమని స్పష్టం చేశాడు. బెదిరింపు కాల్స్ రాజకీయ వర్గాలులో సంచలనంగా మారింది. పలువురు కార్పొరేటర్లు ఈ కాల్స్‌ను రికార్డు చేయడంతో అవి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అధికార మార్పిడి జరిగిన కొద్ది రోజులు నుంచే రాజకీయ కక్షలు ప్రారంభమయ్యానే భయాందోళనలు బిఆర్ఎస్‌లో నెలకున్నాయి. బెదిరింపులు హేయమైన చర్యగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభివర్ణించారు. రాచకొండ సిపికి ఆయన ఫిర్యాదు చేశారు.

## నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రభుత్వానికి సహకరిస్తాం

**పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రత్నాకర్‌రావు, సెక్రెటరీ సదానందం**

హైదరాబాద్, డిసెంబర్ 8,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటైన సందర్భంగా తెలంగాణ స్టేట్ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.రత్నాకర్‌రావు, సెక్రటరీ జనరల్ పి.సదానందం సిఎం రేవంత్‌రెడ్డికి, నూతన మంత్రివర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 24గంటల విద్యుత్ సరఫరా , వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా విషయంలో అసోసియేషన్, ఇంజనీర్లు అన్నిరకాలుగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి సహకరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటనారాయణరెడ్డి, అడిషనల్ సెక్రటరీ జనరల్ అంజయ్య పాల్గొన్నారు.

## కాళోజీ విగ్రహావిష్కరణకు స్థలం కేటాయించాలి

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ ఆత్మ, ప్రజా కవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు విగ్రహం ఏర్పాటుకు సిఎం స్థలాలన్ని కేటాయించాలని ఎపిసిసి ఓబిసి జాయింట్ కో-ఆర్డినేటర్ మాధంశెట్టి అనిల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సచివాలయంలో నూతన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని అనిల్‌కుమార్ కలిసి ఘనంగా సత్కరించి, అభినందలను తెలియజేసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు విగ్రహాన్ని సచివాలయం ఎదుటగాని, తెలంగాణ అమరవీరుల జ్యోతి ఎదుటగాని ప్రతిష్టించేందుకు స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కళోజి నారాయణరావు తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో కృషి చేశారని, ఆయన ఆత్మ తెలంగాణపైనే ఉందని, ఎన్నో కవితలు రాసి ప్రజాకవిగా గుర్తింపు పొంది, కేంద్ర ప్రభుత్వంచే పద్మ విభూషణ్ అవార్డును పొందారని అనిల్‌కుమార్ గుర్తు చేశారు. ఇలాంటి మహానుభావుడి విగ్రహం ప్రతిష్టిస్తే ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు.

## పనులు ఆలస్యం.. ట్రాఫిక్, పొల్యూషన్

### ఇబ్బందిపడుతున్న జనం



కొంపల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కొంపల్లి ప్రధాన కూడలి నుంచి దూలపల్లి వెళ్ళే రోడ్డు పనులు ఆలస్యమవుతాండటంతో వాహనదారులు రోజు నరక యాతన పడుతున్నారు. గతకొద్ది నెలల క్రితం కొంపల్లి నుంచి దూలపల్లి మీదుగా బహదూర్పల్లి వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించారు. అయితే అనుకున్న టైమ్ కంటే పనులు ఆలస్యమవుతుండటంతో రోజు వేల సంఖ్యల్లో వాహనాలు అటు ఇటుగా రాకపోకలు జరుగుతుంటాయి. సాయంత్రం అయితే కాలేజ్ బస్‌లు కూడా రావడంతో కిలోమీటర్స్ మేర ట్రాఫిక్‌తో పాటు పొల్యూషన్ ఎక్కువగా ఉండటంతో ముఖ్యంగా ద్విచక్ర వాహన దారులు పొల్యూషన్‌లో ఊపిరి తీసుకోవటానికి కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి త్వరగా రోడ్డు పనులు ముగించాలని వాహనదారులతో పాటు ఆ ప్రాంతవాసులు వేడుకుంటున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నూతన మంత్రులకు శృతిలయ సీల్‌వెల్‌ల అభినందనలు

రవీంద్రభారతి, డిసెంబరు 8 ప్రభాతవార్త : ప్రజాస్వామ్యం పరిరక్షించే విధానాలతో అహర్నిశలు శ్రమిస్తూ బడుగు బలహీనవర్గాలకు చేరువగా, సకల ప్రజాసమస్యలు పరిష్కరిస్తూ, ప్రజాభిమానాలను చూరగొనే విధంగా ప్రజాదర్బార్‌ను ఏర్పాటుచేసి యావత్ ప్రజలతో మమేకమై కలిసిమెలిసి ప్రజలకు అన్నివేళలా తానుంటానన్న భరోసా కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ప్రముఖ సంస్థలు సీల్‌వెల్ కార్పొరేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ హృదయపూర్వకంగా అభినందిస్తూ స్వాగతిస్తున్నామని, తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సరైన ఆదరణ లభించని నిరాశావాదుల ఆశలు చిగురించేలా నూతన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్న సంపూర్ణ విశ్వాసంతోపాటు సాంస్కృతిక కళారంగాలకు మరింత ఆదరణ, ప్రోత్సాహమివ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో, నూతన మంత్రులు, కాంగ్రెస్ శాసనసభ్యులకు సీల్‌వెల్ సీఎండి బండారు సుబ్బారావు, శృతిలయ ఛైర్మన్ బి.భీమ్‌రెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి ఆమని తదితర సభ్యులు అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## త్వరలోనే ఆరోగ్యశ్రీ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయం చేస్తా

### ఆరోగ్యమిత్రలకు హామీ ఇచ్చిన సిఎం రేవంత్‌రెడ్డి

చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: త్వరలోనే ఆరోగ్యశ్రీ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు న్యాయం చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమోలు రేవంత్‌రెడ్డి ఆ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలకు హామీ ఇచ్చినట్లు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ విభాగం అధ్యక్షుడు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.కుమార్ వివరించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని, కనీస వేతనం రూ.35వేలుతో పాటు టిఎ, డిఎ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి షఫ్లింగ్ విధానాన్ని రద్దు చేయాలని, 16 సంవత్సరాల నుంచి పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యమిత్రలను తిరిగి పిహెచ్‌సిలో నియమించాలని, ఆరోగ్యశ్రీలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించాలని, విధి నిర్వహణలో మరణించి ఉద్యోగికి ప్రభుత్వం నుంచి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించి, ఉద్యోగులందరికి హెల్త్‌కార్డు సౌకర్యం కల్పించాలని కోరారు. తాము చేసిన విజ్ఞప్తిని సిఎం రేవంత్‌రెడ్డి ఎంతో సానుకూలంగా స్పందించారని అన్నారు. ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశ్రీ సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఒయూలో నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న భీమ్‌రావ్ నాయక్ ఇతర నేతలు

తార్నాక, డిసెంబర్ 8 ప్రభాతవార్త: ఒ.యూలో ఈ నెల 30న నిర్వహించనున్న నిరుద్యోగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ భీమ్‌రావ్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో భీమ్‌రావు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్ళు, నిధులు నియామకాలు అనే నినాదంతో గెలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వం సకాలంలో నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగ వ్యతిరేక పాలన కొనసాగిందన్నారు. రాష్ట్రం వచ్చిన తరువాత ఎంతో మంది నిరుద్యోగుల మరణానికి కారణమైందని ఆరోపించారు. ఎన్నికల సమీపంలో 80వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు అన్ని చెప్పి భర్తీ క్రమంలో 17 రకాల ఉద్యోగాలను టీఎస్పీఎస్సీ వేదిక ద్వార అమ్ముకొని తెలంగాణ నిరుద్యోగుల ఉసురు తీసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడంలో నిరుద్యోగులు సఫలీకృతం అయ్యారని చెప్పారు. ప్రతి గ్రామంలో నిరద్యోగులు వారికి జరిగిన అన్యాయంపై ప్రచారం చేశారని చెప్పారు. వారు కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోశించారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన భరోసాను, నమ్మకాన్ని గుర్తుంచుకొని ఒ.యూ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా నిరుద్యోగ విజయోత్సవ సభను ఈ నెల 30ల లక్ష మందితో నిర్వహించబోతున్నామని భీమ్‌రావ్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిడతన పల్లి విజయ్, స్కాలర్ కొర్ర ఈశ్వర్ లాల్, కాంగ్రెస్ నాయకులు హలావత్ మోహన్ నాయక్, తిరుపతి రెడ్డి, బా.బాలునాయక్, బాబునాయక్, చందు నాయక్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## చార్మినార్ నియోజకవర్గంలో జీర్ణించుకోలేపోతున్న బిఆర్ఎస్ నాయకులు

చార్మినార్, డిసెంబరు 8 ప్రభాతవార్త : చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కలేదు.సార్వత్రిక ఎన్నికల్లో చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మహ్మద్ సలావుద్దీన్ లోధీ బిఆర్ఎస్ తరుపున పోటీ చేశారు.చార్మినార్ నియోజకవర్గంలో ఎంఐఎం పార్టీ తరుపున పోటీ చేసిన మీర్ జుల్ఫికర్ అలీ తన సమీప బిజెపి అభ్యర్ధిపై 22858 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.కాగా 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ తరుపున చార్మినార్ నుంచి బరిలోకి దిగిన మహ్మద్ సలావుద్దీన్ లోధీకి కేవలం 6223 ఓట్లు మాత్రమే దక్కాయి.కాగా 2023 సార్వత్రిక ఎన్నికల్లో రెండవ సారి సలావుద్దీన్ లోధీ బిఆర్ఎస్ అభ్యర్ధిగా పోటీ చేశారు.చార్మినార్‌లో ఎంఐఎం విజయం సాధించగా,బిజెపి రెండవ, కాంగ్రెస్ మూడవ స్థానంలో ఉండగా,బిఆర్ఎస్‌కు నాలుగువ స్థానం దక్కింది.చార్మినార్ బిఆర్ఎస్ అభ్యర్ధి మహ్మద్ సలావుద్దీన్ లోధీకి 8853 ఓట్లు లభించాయి.2018,2023 రెండు సార్లు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్ధి మహ్మద్ సలావుద్దీన్ లోధీకి కనీసం డిపాజిట్ కూడ దక్కలేదు.నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు రెండవ సారి లోధీకి చార్మినార్ టిక్కెట్ కేటాయించవద్దని పలు మార్లు పార్టీ అధిష్టానానికి మొర పెట్టుకున్నారు.ఎంఐఎం, బిఆర్ఎస్‌లు స్నేహ పూర్వకంగా ఎన్నికల్లో పోటీ చేశాయి. నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం కూడ నామ మాత్రంగానే జరిగింది.చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి కనీసం డిపాజిట్ కూడ దక్కక పోవటంతో నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు జీర్ణించుకోలేక పోతున్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే లాస్య



ఎమ్మెల్యే లాస్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఆశా వర్కర్లు

కంటోన్మెంట్,డిసెంబర్ 8 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిని గడపగడపకు చేరవేస్తానని కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత తెలిపారు. శుక్రవారం 5వ వార్డు గృహలక్ష్మి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యే లాస్య నందితకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ ప్రజలందరికి అండగా ఉంటానన్నారు. నియోజకవర్గం ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తెచ్చినట్లైతే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అదే విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ డిస్పెన్షరీలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు ఎమ్మెల్యేను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నివేధిత, తేలుకుంట సతీష్ గుప్త, ఎం.హన్మంత్ రావ్ యాదవ్, వినోద్, భాస్కర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే లాస్యకు అభినందనలు తెలిపిన అధికారులు

కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన లాస్య నందితను శుక్రవారం జిహెచ్ఎంసి ఇంజనీర్లు, కంటోన్మెంట్ బోర్డు మెడికల్ విభాగం అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. లాస్యను కలిసిన వారిలో జిహెచ్ఎంసి ఈఈ సుదర్శర్, డి.ఈ, అంజనేయులు, ఏఈ రవిందర్, మెడికల్ అధికారులు రాజకుమారి, విశాల్ రాజ్, నాగార్జున, శ్వేత, శ్రీలక్ష్మి, యామిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల కింద నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### బాధిత రైతాంగ పోరాట వేదిక డిమాండ్

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: సీతారాం ప్రాజెక్టు బాధిత రైతులకు న్యాయం చేయాలని భాదిత రైతాంగ పోరాట వేదిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన, గిరిజనేతర రైతులకు ఈ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా అన్యాయం జరిగిందని, ఎకరానికి 35 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వేదిక కోరింది. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోరాట వేదిక కన్వీనర్ తన్నీరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల నగరంలో వేదిక ఆధ్వర్యంలో 'ధర్మాగ్రహ సభ' నిర్వహించడం జరిగిందని, ఈ సభలో అమోదించిన పలు తీర్మానాలను వెల్లడించారు. చందనవల్లిలో ఇన్‌ఫ్రా అనే సంస్థతో ప్రభుత్వం ఆ దళారి సంస్థతో కలిసి బాధితులకు కేవలం ఒక ఎకరంకు 8 లక్షల రూపాయలు చెల్లించి, ప్రభుత్వం 80 లక్షల నుంచి కొటిన్నర వరకు కంపెనీలకు విక్రయించి దళారిలా వ్యవహరించిందని, కాళేశ్వరం నీటి పారుదల కోసం కట్టిన మల్లన్న సాగర్ ప్రాజెక్టు బాధితులకు రావాల్సిన న్యాయమైన పరిహారం చెల్లించాలని, తాండూరు ఏరియాలో చెట్టినాడ్ సిమెంట్ కంపెనీ, రైల్వే ట్రాక్ బాధితులకు ప్రభుత్వం, కంపెనీలు కలిసి మోసం చేశాయని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా ఖమ్మం జిల్లాకు చెందిన 7 మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేశారని, ఆ మండలాల ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేయాలని, ఎపి రాజధాని అమరావతికి ఉచితంగా భూములు ఇచ్చిన రైతుల జీవ విధ్వంసం, కుట్రలపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జిచే విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని, కరోనా మరణాలు, వైద్యం అప్పులతో అల్లాడిపోతున్న బాధిత రైతాంగాన్ని అదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## రిలీవర్లకు మాగంటి సత్కారం



సమావేశంలో మాట్లాడుతున్న మాగంటి గోపినాథ్

ఫిల్మ్‌నగర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ నియోజకవర్గం షంషీర్ ఫంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ బూత్ ఏజెంట్‌లు, రిలీవర్లు, ముఖ్య నాయకులు, మహిళా నాయకుల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో నేతలందరినీ శాలువాలతో సత్కరించి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు సంజీవ్, కార్యదర్శి షరీఫ్, సీనియర్ నాయకులు తన్ను ఖాన్, జావీద్ కృష్ణ కుమార్ అజీమ్, ముస్తాక్, అహ్మద్, కళ్యాణి, ముబీన్, సలీమ్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ త్వరగా కోలుకోవాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, డిసెంబర్ 8, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గురువారం రాత్రి దురదృష్టవశాత్తు క్రింద పడటం వలన కాలుకు గాయం కావడం చాలా బాధాకరమైన విషయమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విచారం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి దీవెనలతో కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అలాగే శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికెపూడి గాంధీ కెసిఆర్ గాయపడిన విషయాన్ని తెలుసుకుని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షమమే ధ్యేయంగా పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంతో తిరిగి రావాలని దేవున్ని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## జాఫ్రీ మసీద్ కమిటీ అధ్యక్షులు నోమాన్‌ను పరామర్శించిన మాజీ మంత్రి తలసాని

సంజీవరెడ్డి నగర్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : సనత్‌నగర్‌లోని జాఫ్రీ మసీద్ కమిటీ అధ్యక్షులు నోమాన్‌ను శుక్రవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. నోమాన్ తల్లి, మాజీ అధ్యక్షుడు సిరాజుద్దీన్ భార్య రెండు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించారు. విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం సనత్‌నగర్‌లోని ఎస్ఆర్‌టిలో గల వారి నివాసానికి వెళ్ళి నోమాన్, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంట బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ పి.శేఖర్, మాజీ అధ్యక్షుడు ఖలీల్, నాయకులు పాజిల్, కరీం, జమీర్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీకి గురైన సెల్‌ఫోన్‌లు బాధితులకు అందించిన చిక్కడపల్లి సిఐ



చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోరీ గురైన వారికి చెందిన సెల్‌ఫోన్‌లను స్థానిక ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య శుక్రవారం అందించారు. శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో చోరీకి గురైన ఏడు సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేసి పొగొట్టుకున్న వారికి అందించడంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ సిఐకి ధన్యవాదాలు తెలిపాలు. ఈ సెల్‌ఫోన్‌లను ట్రేస్ చేయడంతో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన క్రైం కానిస్టేబుల్ ప్రశాంత్‌ను ఈ సందర్భంగా సిఐతో పాటు బాధితులు అభినందనలు తెలిపారు.


## తాళం పగులగొట్టి ఇంట్లో చోరీ.. 30గ్రాముల బంగారం అపహారణ



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

దుండిగల్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చొరబడి బంగారు, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్ళిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగిల్లాపూర్‌లో నివాసం ఉంటున్న గుండు నర్సయ్య వ్యాపరస్తుడు. ఈ నెల 2వ తేదీన నర్సయ్య దంపతులు ఇంటికి తాళం వేసి నిజాంపేట్‌లో నివాసం ఉంటున్న కుమారుడి వద్దకు వెళ్ళారు. 4వ తేదీన నర్సయ్య గాగిల్లాపూర్‌కు తన పనులు ముగించుకుని తిరిగి కుమారుడి వద్దకు వెళ్ళారు. శుక్రవారం ఉదయం 6:30 గంగల ప్రాంతంలో నర్సయ్య దంపతులు చర్చి గాగిల్లాపూర్‌లోనితమ నివాసానికి చేరుకోగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. అనుమానంతో లోనికి వెళ్ళగా బీరువా పగులగొట్టి అందులోని బట్టలు వస్తువులు కిందపడిపోయి కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బీరువాలో ఉన్న 30గ్రాముల బంగారు ఆభరణాలు, 750 గ్రాముల వెండి ఆభరణాలు చోరికి గురైనట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కూకట్‌పల్లి జెఎన్‌టియూ యూనివర్సిటిలో 16న మెగా జాబ్ మేళా




గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న వైస్ ఛాన్స్‌లర్

కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 8, ప్రభాతవార్త : కూకట్‌పల్లి సాంకేతిక విశ్వ విద్యాలయం (జెఎన్‌టియుసి)లో డిసెంబర్ 16వ తేదీన మెగా ఉద్యోగమేళా నిర్వహించనున్నారు. జాబ్ మేలా గోడ పత్రికను శుక్రవారం యూనివర్సిటి వైస్ ఛాన్సులర్ కట్ట నరసింహారెడ్డి ఆయన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయ కుమార్‌రెడ్డి, రిజిస్టర్ డాక్టర్ మంజూరుహుసేన్, డైరెక్టర్ డాక్టర్ ఏ.గోవర్ధన్, యూనివర్సిటీ ఇండస్ట్రీయల్ ఇంటరెక్షన్ సెల్ డైరెక్టర్ తార కళ్యాణి, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జె.సురేష్ కుమార్, కంపెనీ సీఈఓలు ఆయా కంపెనీల ఉన్నత అధికారులు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాను నైపుణ్య హ్యూమన్ డెవలప్‌మెంట్ సొసైటీ, సేవ ఇంటర్ నేషనల్ వారు సంయుక్తంగా నిర్వహించనున్నారు. దాదాపు 100 కంపెనీల వారు జాబ్ మేళాలో పాల్గొనే వారికి అవసరం ఉన్న వారికి నియామకం చేపట్టనున్నారని చెప్పారు. చదువుకున్న వారు వారి వారి అర్హతకు తగ్గ ఉద్యోగం కోసం అనేక కంపెనీల చుట్టూ తిరగడం సాధరణ విషయం కానీ, ఇక్కడ సుభద్ర నైపుణ్య ఫౌండర్, జెఎన్‌టియూ వేదికగా అనేక మంచి మంచి కంపెనీల వారిని ఆహ్వానం చేసి ఆయా కంపెనీలకు అవసరం ఉన్న సాంకేతిక, ఆఫీస్ వర్క్ లేదా ఇతర అవసరం కోసం వారే ముందుకు వచ్చి నియామకాలు చేయడం నిరుద్యోగ యువతకు మంచి అవకాశం ఇస్తున్నారన్నారు. జెఎన్‌టియు యూనివర్సిటి క్యాంపస్ విద్యార్థులతో పాటు బయట చదువుకున్నవారు ఇతర అనేక కాలేజీలలో చదువుకున్నవారు ఈ జాబ్ మేళాలో పాల్గొని వారి వారి అర్హతకు తగ్గ ఉద్యోగం పొందవచ్చని అన్నారు. నిరుద్యోగ యువత 10వ తరగతి, ఇంటర్, బీటెక్, ఎంటెక్, బీఫామ్, ఎమ్‌ఫామ్, ఐటీకోర్స్, బ్యాంకు అన్ని రంగాలలో వారు పాల్గొనవచ్చునని తెలిపారు.

## బంగారు తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కాపాడాలి

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రానికి రెండోవ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర మంత్రి వర్గానికి లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. బంగారు తెలంగాణ రాష్ట్రాన్ని సిఎం కాపాడాలని, ప్రజలు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని కోరారు. ఉచితాల పేరుతో ప్రజలను సోమరిపోతుల్లా తయారు చేయరాదని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను లాభసాటిగా కొనసాగించాలని, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల మన్నలను పొందేలా పాలన అందించాలని ఆయన సిఎంను కోరారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిసిన రాజేశ్వర్‌యాదవ్

సైఫాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావ్‌పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డిని తెలంగాణ రాష్ట్ర బిసి సంఘం అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్‌యాదవ్ కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యాదవ్ మాట్లాడుతూ ప్రగతి భవన్ పేరును జ్యోతి రావ్‌పూలే ప్రజా భవన్‌గా మార్చినందుకు సిఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. బిసి విద్యార్థులకు పెండింగ్‌లోఉన్న ఐదువేల కోట్ల స్కాలర్‌షిప్ నిధులు విడుదల చేయాలని, విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా వేదిస్తున్న కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని, అలాగే బడ్జెట్ సమావేశాల్లో బిసి కార్పోరేషన్‌కు అధికంగా నిధులు విడుదల చేయాలని ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంను కలిసినవారిలో రవికుమార్, సాయి వర్ధన్ తదితరులు ఉన్నారు.

## సోనియా గాంధీని కలిసిన సర్వే సత్య నారాయణ



కంటోన్మెంట్,డిసెంబర్ 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందుకు కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్య నారాయణ శుక్రవారం న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ హౌజ్‌లో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని కలిసిసి అభినందనలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన టీ.ఎన్

కంటోన్మెంట్,డిసెంబర్ 8 ప్రభాతవార్త: బోయిన్‌పల్లిలో నివాసం ఉంటున్న మల్కాజిగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బారీ మెజార్టీతో విజయం సాధిచినందుకు శుక్రవారం బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే మర్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## యుజిడి పైప్‌లైన్ పనులను ప్రారంభించిన డిప్యూటి మేయర్

నిజాంపేట్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 7వ డివిజన్‌లో నూతనంగా ప్రారంభిస్తున్న యుజిడి పైప్‌లైన్ పనులను శుక్రవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుజిడి పైప్‌లైన్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, ఇంజనీర్ అరుణ్, కాంట్రాక్టర్ హరియా నాయక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఠాకూర్‌ను కలిసిన కోలన్ శ్రీనివాస్‌రెడ్డి



నిజాంపేట్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : రాష్ట్ర సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్‌రాజ్ ఠాకూర్‌ను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించి, బొకె అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మారెడ్డి, వంశీ, ప్రేమ్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లిలో నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వైన్‌షాప్

కంటోన్మెంట్, డిసెంబర్ 8 ప్రభాతవార్త: బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ నుండి బాపూజీ నగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలోని ఓ ఖాళీ స్థలంలో అక్రమంగా షెడ్డును ఏర్పాటు చేసి వైన్‌షాప్‌ను కొనసాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ ఉజ్జయిని వైన్స్ నిర్వాహకుడు ఎస్.శివ కుమార్‌కు సోకాస్ నోటీస్ అందజేసినప్పటికి నిర్వాహకుడు నిబంధనలకు విరుద్ధంగా యధేచ్చగా మద్యాన్ని విక్రయిస్తున్నాడు. ఈ ఖాళీ స్థలం పక్కనే అతి పెద్ద నాలా ప్రమాదకరంగా ఉన్నది. ఈ వైన్‌షాప్ కొనసాగిస్తే తాగుబోతులు నాలాలో పడే ప్రమాదం ఉంది. ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వైన్ షాప్‌ను వెంటను తొలగించాలని స్థానికులు డిమాండ్ చేశారు.

## కన్నుల పండువగా హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన

షాబాద్, డిసెంబర్ 8, ప్రభాతవార్త : షాబాద్ మండల పరిధిలోని మద్దూర్ గ్రామపంచాయతీకి అనుబంధ గ్రామమైన రాంసింగ్ తాండలో శ్రీహనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్థంబ ప్రతిష్టాపన కార్యక్రమం కన్నుల పండువగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చలువ పందిళ్ల నడుమ, భాజభజింత్రీల మధ్య, వేద పండితులు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్టాపన కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్లనియోజకవర్గ ఇంచార్జీ పామెన భీంభరత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, సర్పంచ్ నరేందర్‌రెడ్డి,ఉపసర్పంచ్ రవీందర్‌నాయక్, నాయకులు రాంరెడ్డి, సుధాకర్‌గౌడ్, విష్ణుగౌడ్ ఉన్నారు.



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు శ్యామ్ కుమార్

## తలసానికి అభినందనలు

అడ్డగుట్ట, డిసెంబర్ 8 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి సనత్ నగర్ నియోజకర్గం అభ్యర్థిగా అఖండ మెజార్టీతో విజయం సాధించిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు మాజీ సభ్యులు ప్యారసాని శ్యామ్‌కుమార్, భాగ్యశ్రీలు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసంలో కలిసి తలసానికి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు యశ్వంత్ కుమార్, బీసీసెల్ ఉపాధ్యక్షులు ఉమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



చార్మినార్, డిసెంబరు 8 ప్రభాతవార్త : మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని శుక్రవారం చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ ముజీబుల్లా షరీఫ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. ముజీబుల్లా షరీఫ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు హోంశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం లభ్యం



చార్మినార్, డిసెంబరు 8 ప్రభాతవార్త : పాతబస్తీ చేలాపుర హనుమాన్ మందిరం వద్ద గుర్తు తెలియని ఓ వ్యక్తి (38) మృత దేహం లభించిన సంఘటన హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ప్రియాంక కథనం ప్రకారం.. చేలాపురలోని హనుమాన్ మందిరం, మహిళా పోలీస్ స్టేషన్ రహదారిలో గుర్తు తెలియని ఓ వ్యక్తి మృతదేహం పడి ఉంది. సమాచారం అందుకున్న హుస్సేనీ ఆలం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని ఉస్మానియా మార్చురిలో భద్ర పరిచారు. మృతునికి సంబంధించిన కుటుంబ సభ్యులు 8712660332 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలి. ఈ కేసును హుస్సేనీఆలం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళపై తండ్రీ కొడుకులు, మహిళ మధ్య పార్కింగ్ గొడవ

అల్వాల్, డిసెంబరు 8 ప్రభాతవార్త: పార్కింగ్ వివాదం నేపథ్యంలో బ్యూటీ పార్లర్ నిర్వాహకురాలిపై తండ్రీ కొడుకులు దౌర్జన్యం చర్చాంశనీయంగా మారింది. అల్వాల్‌లో శుక్రవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసుకు సంబంధించి పోలీసులు బాధిత మహిళ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వెస్ట్ వెంకటాపురం దినకర్ నగర్‌లో పూర్ణిమ బ్యూటీ పార్లర్‌ను లావణ్య గత పదిహేను సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. సంవత్సరం క్రితం బ్యూటీ పార్లర్ ఎదురుగా విజయ భాస్కర్ రెడ్డి నాలుగు అంతస్తుల ఓ భవనాన్ని నిర్మించారు. భవనానికి ఎటువంటి పార్కింగ్ ఏర్పాటు చేయకుండా గ్రౌండ్ ఫ్లోర్‌ను ఓ సూపర్ మార్కెట్‌కు అద్దెకు ఇచ్చారు. సూపర్ మార్కెట్‌కు వచ్చే వారు తమ వాహనాలను బ్యూటీ పార్లర్ ఎదురుగా నిలుపుతుండడంతో వివాదం ప్రారంభమైంది. శుక్రవారం ఇదే విషయమై ఇరు వర్గాలు మధ్య వాదనలు జరిగాయి. కొద్ది సేపటికి విజయ భాస్కర్ రెడ్డితో పాటుగా ఆయన తనయుడు శ్రీకర్ రెడ్డిలు బ్యూటీ పార్లర్‌లోకి వెళ్ళి మహిళను దుర్భాషలాడుతూ దాడికి ప్రయత్నించారు. తండ్రి కొడుకులు బ్యూటీ పార్లర్‌లోకి వెళ్ళి గొడవ పడిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. బాధితురాలు లావణ్య ఇచ్చిన ఫిర్యాదుతో విజయ భాస్కర్ రెడ్డి, శ్రీకర్ రెడ్డిలుపై పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది.



బంజారాహిల్స్‌లో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న టర్కీ కౌన్సిల్ జనరల్ వోరహాన్, ఎల్మాన్

# వామ్మో.. న్యూమోనియా!

### లక్షణాలతో ఆస్పత్రులకు క్యూకడుతున్న బాధితులు
### పెరుగుతున్న గొంతు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు
### జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన



హైదరాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త: చలితీవ్రత పెరగడంతో న్యూమోనియాతో వణికిపోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులను పరిశీలిస్తే ప్రతి పది మందిలో కనీసం రెండు న్యూమోనియా కేసులే ఉంటున్నాయి. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్లలోపు ఈవ్యాధి బారిన అధికంగా పడుతున్నారు. పలువురు మృత్యువు బారినపడుతున్నారు. దగ్గు, గొంతు నొప్పి, చెవి ఇన్‌ఫెక్షన్లన్లు, న్యూమోనియా, బ్రాంకైటీస్, ఆస్తమాతోపాటు శ్వాసతీసుకోవడానాకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్పత్రి నిలోఫర్‌లో కూడా గత వారం నుంచి వివిధ రకాల సమస్యలతో చికిత్స కోసం పిల్లను తల్లిదండ్రులు తీసుకు వస్తున్నారు. సాధారణ రోజుల్లో 600వరకు ఓపి ఉంటే అది వెయ్యికి దాటింది. అందులో సుమారు 50-100కేసుల న్యూమోనియా లక్షణాలతో ఉంటున్నట్లు తెలుస్తుంది. కేవలం నిలోఫర్‌మాత్రమే కాకుండా గాంధీ, ఉస్మానియా, ఫీవర్ ఆసుపత్రికి సైతం రోగుల సంఖ్య పెరిగింది. ఈవ్యాధిబారిన పడేవారిలో పెద్దల్లో మద్యపానం, ధూమపానం, సమాయనికి ఆహారం తీసుకపోవడం వల్ల ఈవ్యాధి వస్తుండగా, చిన్నారుల్లో వ్యాధి నిరోదకశక్తి తక్కువగా ఉండటం వల్ల, టీకాలు సరిగా వేయించకపోవడం వల్ల సమంక్రమించే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రధానంగా గాలీనీరు ద్వారా ఇది సక్రమిస్తుంది. చిన్నారుల్లో పీల్చే గాలి, తాగే నీరు ద్వారా వా ్యధికారక బ్యాక్టీరియా లైదా వైరస్ గొంతు నుంచి ఊపిరితిత్తులకు చేరతుంది. అప్పుడు ఊపిరితిత్తుల రుగ్మతకు గురై న్యూమోనియాగా మారుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే ఊపిరితిత్తుల నుంచి రోగపీడిత రక్తం గుండెకు సరఫరా అవుతుంది. గుండె ఇతర అవయవాలకు రక్తాన్ని పంపు చేయడంతో శరీరమంతా ఇన్‌ఫెక్షన్ అవుతుంది.

**నాలుగు రకాలుగా సోకే అవకాశం..** వ్యాధి తీవ్రతను బట్టి నాలుగురకాలుగా విభజించారు. బ్యాక్టీరియల్ నిమోనియా, వైరల్ న్యూమోనియా శ్వాశకోస సంబంధిత న్యూమోనియా, ఫంగల్ న్యూమోనియా. బ్యాక్టీరియా వ్యాధి సాధారణంగా వచ్చేంది. దీనివల్ల శ్వాస తీసుకోవడంలో సమస్యలు వస్తాయి. ఇన్‌ఫ్లూయిజా ఏ,బి వ్యాక్సిన్లతో నివారించవచ్చు. శ్వాసకోస న్యూమోనియా శుభ్రంలేని ఆహారం, ద్రవాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఫంగల్ నియోనియా విషజ్వరం వచ్చినప్పుడు ఫంగస్‌ల కారణంగా వస్తుంది. ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది పడటం, వాంతులు అలవుతుంటే మాత్రం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించడం అవసరం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూయోనియాకు సంబంధించి ఇచ్చే పీవీసీ వ్యాక్సిన్లు అందుబాటులో లేవు. వీటిని కొనుగోలు చేయాలంటే కనీసం 2వేల నుంచి 4వేల వరకు ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో వీటిని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుండగా, మన దగ్గర మాత్రం ఇంకా అందుబాటులో రాలేదు. దీంతో బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను అశ్రయించాల్సి వస్తుంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సగటున రూ.5వేల నుంచి 7వేల వరకు ఖర్చవుతుంది. చలితీవ్రత పెరగడం, కేసుల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూమోనియాకు సంబంధించిన చికిత్సలపై దృష్టి సారించి ప్రాణాపాయం నుంచి కాపాడాల్సిన ఆవశ్యకత ఉంది.

**ఈ జాగ్రత్తలు అవసరం..** -ఈకాలంలో పొగమంచు ఎక్కువ. ఫలితంగా గాలిలో కాలుష ్యంపైకి పోదు. వాకింగ్‌కు వెళ్ళేవారు దీనిబారిన పడి వివిధ శ్వాసకోశ వ్యాధులకు గురవుతారు. బాగా ఎండవచ్చాక నడకకు వెళ్ళాలి. ఉన్నిదుస్తులు, చేతులకు తొడుగుల, ముక్కు, చెవులు మూసేలా ముసుగుల్లాంటివి ధరించడం వల్ల చల్లధనం నుంచి కాపాడుకోవచ్చు. సాయంత్రం సమయాల్లో వ్యాయామం చేయడం మంచింది. -పిల్లలను బడులకు పంపే ముందు ఉన్నిదుస్తులు, షూ, చేతులకు తొడుగులు, కాళ్లు చేతులకు కప్పిఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే -నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, ఎన్ఐసీయూ ఉన్న శిశువులు, అప్పుడే పుట్టిన శిశువుల పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చేతులు శుభ్రం చేసుకోకుండా వారిని తాకకూడదు. -గర్భిణులు, అయిదేళ్లలోపు పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి ఉదయం, సాయంత్రం వేళ్లలో బయటకు తిరగకుండా చూసుకోవాలి. -అవయవ మార్పిడి చేసుకున్న వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉటుంది. చలిలో తిరగడం వల్ల ఇలాంటి వారు త్వరగతిన వైరల్ వ్యాధులభారిన పడతారు. బయటకు వచ్చేటప్పుడు ముక్కు, నోరు, చెవులు, కప్పే మాస్కులను ధరించాలి. ఉన్ని దుస్తులను వేసుకోవాలి. -ఎయిడ్స్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగుల్లో వ్యాధి నిరోదశక్తి తక్కువ, చలిలో తిరగడం వల్ల శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులు దాడి చేసే అవకాశం ఉంది. -బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు కాళ్లు, చేతులు, ముఖ్యం సబ్బుతో కడుక్కోవడ మంచింది. ఒకరి నుంచి మరొకరికి వైరల్ వ్యాధులు సోకకుండా చూసుకోవచ్చు. -తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేతి రుమాలు ముక్కు, నోటికి అడ్డంగా పెట్టుకోవాలి. మరుగుదొడ్లను వినియోగించాక సబ్బుతో చేతులు కాళ్లు కడుక్కోవాలి. -పెంపుడు జంతువులను తాకినప్పుడు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. భోజనం వండే సమయంలో శుభ్రత పాటించాలి. -సాధ్యమైనంత వరకు చల్లని పదార్థాలు, పానియాలకు దూరంగా ఉండాలి. గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు.. పిల్లలు, వృద్ధులు, న్యూమోనియా, స్వైన్‌ఫ్లూ సోకకుండా వ్యాక్సిన్లు తీసుకోవాలి.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

మెహిదీపట్నం, డిసెంబర్ 8, ప్రభాతవార్త : కార్వాన్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీలో వలసలు మొదలైనాయి. ఒకరిని చూసి మరొకరు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. గత రెండు రోజుల క్రితమే బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కావూరి వెంకటేష్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా శుక్రవారం ఆపార్టీ కార్వాన్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు నర్మద పార్టీ మహిళా నేతలతో కలిసి మైనంపల్లి హనుమంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం కావూరి వెంకటేష్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీలోనే న్యాయం జరుగుతుందని తెలిపారు. ఉద్యమ సమయం నుంచి టిఆర్ఎస్ పార్టీలో పనిచేసినా ఏనాడు అవకాశాలు రాలేదన్నారు. అధికారంలో ఉన్నా వలసవాదులకే అవకాశాలు కల్పించి ఉద్యమకారులను విస్మరించారని విమర్శించారు. తెలంగాణ కోసం పనిచేసిన ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తుందని ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరగడం సంతోషకరమన్నారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు శ్రీనివాస్‌చారి, మధుసూదన్, దుర్గేష్ మహిళా నేతలు సంతోషి, అనిత, వనితలు ఉన్నారు.

## సెక్యూరిటీ గార్డులకు తక్షణమే జీత భత్యాలు చెల్లించాలి



జీత భత్యాల కోసం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సెక్యూరిటీ గార్డులు

అడ్డగుట్ట, డిసెంబర్ 8 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డులో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డులకు వెంటనే జీత భత్యాలు చెల్లించాలని ఏఐటీయుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, యూనియన్ అధ్యక్షులు ఎం.నర్సింహ్మా డిమాండ్ చేశారు. కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి గత 2 నెలల నుంచి జీత భత్యాలు చెల్లించ పోవడంతో శుక్రవారం బోర్డు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో నర్సింహ్మా మాట్లాడుతూ బోర్డు నుంచి బిల్లులు రావడం లేదన్న కుంటి నసాకుతో కాంట్రాక్టర్లు సెక్యూరిటీ గార్డులకు జీతాలు చెల్లించ పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీ చాలని జీతాలతో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు ఇంటి కిరాయిలు చెల్లించ లేక, స్కూల్ ఫీజులు, ఇతర అవసరాల కోసం డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మహిళా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఇంటింటీ సర్వే

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 8, ప్రభాత వార్త: మండలంలోని అంకుశాపూర్‌లో టీఎస్ సాంఘీక సంక్షేమ మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో నిరుద్యోగ ఉపాధి అంశాలపై సర్వే నిర్వహించారు. గ్రామంలోని ప్రిన్సిటన్ ఇంజినీరింగ్ కళాశాల భవనంలో గల టీఎస్ బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామంలో ఇంటింటీకి తిరుగుతూ 15 సంవత్సరాల నుండి 23 సంవత్సరాలకు యువతి, యువకుల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ తదితర విద్యనభ్యసించి ఉపాధి అవకాశాలు లేకుండా ఉండటం, ఎస్ఎస్‌సీ, ఇంటర్ తర్వాత పై చదువులు చదవకుండా ఉండటం వంటి అంశాలపై సర్వే నిర్వహిస్తున్నట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ తెలిపారు. దాదాపు వంద మంది విద్యార్థులు గ్రామంలో ఇంటింటీకి తిరిగి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గ్రామీణ ప్రజల స్థితిగతులు తెలుసుకోవడం, సమాజం పట్ల అవగాహన కల్పించే నిమిత్తం సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు క్యాంపు కోఆర్డినేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు రేఖ, శ్రీదేవి, హేమమాలిని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాధురి, మాణిక్య తదితరులు పాల్గొన్నారు.

## రీజెన్సీలో ఘనంగా క్రిస్‌మస్ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

హైదరాబాద్ డిసెంబర్ 8, ప్రభాతవార్త: ఎర్రమంజిల్‌లోని రీజెన్సీ హోటల్‌మెనేజ్‌మెంట్ కాలేజీలో శుక్రవారం క్రిస్‌మస్ గాలా పేరుతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డితోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు క్రిస్‌మస్ కేక్ మిక్సింగ్ చేసి, క్రిస్‌మస్‌తాతా శాంతాక్లాజ్ వేశాధారణలో ఉల్లాసంగా ఉత్సాంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా చాక్లెట్లు, టోఫీలు పంచి, బహుతులు అందిస్తూ, కరచాలన చేస్తూ పండగ వాతావరణాన్ని సృష్టించారు. అనంతరం ప్రిన్సిపల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా క్రిస్‌మస్ వేడులకు జరుపుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## త్వరలోనే నూతన రోడ్లు అందుబాటులోకి తీసుకువస్తాం: కార్పొరేటర్ పావని వినయకుమార్



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో త్వరలోనే నూతన రోడ్లు అందుబాటులోకి తీసుకురానున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని నర్మద నర్సింగ్ హోం సమీపంలోని మాధవరావు లేన్‌లో నిర్మిస్తున్న నూతన వీడీసీసీ రోడ్ల పురోగతిని బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని, మరో 15రోజుల్లో ఈ ప్రాంతవాసులకు నూతన వీడీసీసీ రోడ్డు అందుబాటులోకి రానున్నట్లు వివరించారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న మరిన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ఇన్‌స్పెక్టర్ మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రగతిభవన్‌ను పూలే అంబేద్కర్ భవన్‌గా మార్చడం అభినందనీయం

చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: ప్రగతిభవన్‌ను జ్యోతిరావుపూలే అంబేద్కర్ భవన్‌గా మార్చడం అభినందనీయమని మాజీ కార్పొరేటర్ అరుణజయేందర్ అన్నారు. శుక్రవారం జవహర్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో అరుణజయేందర్ మాట్లాడారు. ప్రజాభవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించేలా సిఎం చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. శనివారం ఎఐసిసి అగ్రనేత సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభిషేక్ కెన్నడీ, నాయకులు బంటారం యాదగిరి గౌడ్, గుర్రం శంకర్, మారిశెట్టి నర్సింగరావు, గుండు జగదీశ్‌బాబు, సాయికీర్త్, శశుకుమార్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి పోలీస్ అధికారుల సంఘం ఉపాధ్యక్షుడిగా రవీందర్‌కుమార్

చిక్కడపల్లి, డిసెంబరు 8 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర బీసీ రాజ్యాధికార సమితి పోలీసు ఎంప్లాయిస్ సంఘం ఉపాధ్యక్షుడిగా రవీందర్‌కుమార్ నియమితులయ్యారు. ఈవమేరకు సమితి అధినేత దాసుసురేశ్ బాగ్‌లింగంపల్లిలోని కేంద్రంలో కార్యాలయంలో నియామకపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన రవీందర్‌కుమార్ మాట్లాడుతూ బీసీలకు సంబంధించిన న్యాయమైన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, బీసీలకు దక్కాల్సిన హక్కులను అందే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు.

## ఫ్లెక్సీని చించివేయడంపై పోలీసులకు కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు

బేగంపేట డిసెంబరు 8, ప్రభాతవార్త : సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ ఫతేనగర్ లింకు రోడ్డు జంక్షన్ లో గురువారం టీపీసీసీ డెలిగేట్, మ్యానిఫెస్టో కమిటీ మెంబరు మర్రి ఆదిత్యారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తు తెలియని వ్యక్తులు చించివేసిన ఘటనపై మర్రి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసారు. తమ నాయకుని ఎదుగదల చూసి ఓర్వలేకనే కొందరు ఇలాంటి చర్యలకు పాల్పడి ఉండవచ్చని. వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ నాయకులు నసీరుద్దీన్, విఠల్, ఇబ్రహీంపటేల్, శ్రీనివాస్, సిద్ధిఖ్, హేమలతలు బేగంపేట ఇన్స్‌పెక్టర్ జుట్టు భాస్కర్ కు ఫిర్యాదు చేసారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని ఇన్స్‌పెక్టర్ హామీ ఇచ్చారని కాంగ్రెస్ నాయకులు తెలియజేసారు.



తెలంగాణ అధికారుల ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల సంయుక్త పోరాట సమితి ఆధర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న తెలంగాణ జెఎసి సభ్యులు

## ఇస్లాం మత ఇస్తేమా నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్, డిసెంబర్ 08, ప్రభాతవార్త: పరిగి మండల పరిధిలో జనవరి 5,6,7 తేదీలలో నిర్వహించనున్న ఇస్లాం మత ఇస్తేమా కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో సంబంధిత అధికారులు, ఇస్లాం మత పెద్దలతో ఇస్తేమా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు రోజుల పాటు నిర్వహించే ఇస్తేమా సభకు అవసరమైన మిషన్ భగీరథ నీరు, విద్యుత్తు, రోడ్ల ఏర్పాటు వాహనాలకు పార్కింగ్ స్థలంతో పాటు పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. ఇట్టి పనులు చేపట్టేందుకు మండల స్థాయి అధికారులను భాగస్వాములు చేయాలని సూచించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సోమవారం నుంచి ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లా డుతూ, ఇస్తే మాకు దాదాపు 2 లక్షల మంది హాజరవుతారని, మొదటి ప్రాధాన్యతగా నీరు, విద్యుత్ సదుపాయాలను అవసరం మేరకు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా ఈఈ లు చల్మారెడ్డి, బాబు శ్రీనివాస్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కు మార్, పరిగి మున్సిపల్ కమిషనర్ శ్రీనివా సన్, విద్యుత్‌శాఖ ఇంజనీర్లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

**ప్రజావాణి ప్రారంభం..** అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా తాత్కాలికంగా రద్దు చేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 11 సోమవారం నుంచి తిరిగి యథవిధిగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణిలో ప్రజలు వారి సమస్యలకు సంబంధించిన అర్జీలను చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.



ఫ్యాకేజింగ్ రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులపై ఓ హోటల్‌లో జాతీయ సదస్సు కార్యక్రమానికి ప్రిన్సిపల్ సెక్రటరీ జమేశ్ రంజన్, తెలంగాణ ఐటీ డిపార్ట్ మెంట్ ,ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్ పరిశ్రమలు మరియు వాణిజ్య రంగం ఎన్.ఎల్ రాజు హాజరయ్యారు


తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నెం. మరియు తేది: 27/DB/EE/అల్వాల్ సర్కిల్/GHMC/2023-24, తేది: 08.12.2023

పనిపేరు: ట్రాక్టర్ మరియు ట్రాలీ వాహనంతో తక్షణ మరమ్మతు బృందాన్ని నియమించుట. అంచనా మొత్తం రూ.లక్షలలో: 23.70. ప్రారంభ తేది, సమయం : 13.12.2023 సా.4.00గం. బిడ్ స్వీకరణకు చివరి తేది, సమయం : 22.12.2023 సా.04.30గం.లకు. EE యొక్క పేరు చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అల్వాల్ సర్కిల్-27, GHMC. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.eprocurement.gov.in పై చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అల్వాల్ సర్కిల్-27, GHMC.

DIPR.No. 8536-PP/CL/Advt/1/2023-24 తేది: 08.12.2023



**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client a reputed Home Finance Company decided to grant loan to **M/S. MK ENTERPRISES** represented by its Proprietor **MIRZA KAZIM BAIG,** S/o Mirza Ayoob Baig, aged about 47 years, Occ: Business, R/o H. No.22-7-677, Mir Alam Mandi, Mir Chowk, Charminar, Hyderabad, on his approaching my client claiming as the owner of below mentioned schedule of property registered as Sale Deed Doc. No. 2067/2019 executed and registered by Fatima Banu on 31.08.2019 before SRO, Charminar. The present owner reported that he lost link documents (1) Sale Deed Doc. No. 1311/1981 dated: 01.04.1981, H. No. 22-7-633 and 633/B, extent 78.22 Sq.yds, and (2) Sale Deed Doc. No. 1228/1982 dated: 02.03.1982, H.No.22-7-633, extent 129.27 Sq.Yds, both properties situated at Mir Alam Mandi, Hyderabad and registered before SRO, Azampura. Police Complaint and Publication was not given on lost documents. Any person/s, Financial Institutions, Banks having right, title, objections or claims in respect of the schedule of property shall submit their claims within 7 days from the date of publication to the undersigned along with documentary evidence and no claims shall be entertained thereafter.

**SCHEDULE OF PROPERTY**

All that piece and parcel of House bearing Municipal No. 22-7-633 and 633/B, totally admeasuring 160.0 Sq.Yds or 133.76 Sq.Mtrs, with a built up area of 500.0 Sq.Fts., situated at Mandi Mir Alam, Hyderabad and bounded by: **NORTH** :: Neighbours House; **SOUTH** :: Road and Neighbours House; **EAST** :: Neighbours House; **WEST** :: Road;

**Sd/- Dr. C.S. CHAKRAVARTHY**
ADVOCATE
Ground Floor, H.No.16-11-16/T/4, "Master's Nilayam", West Prashanth Nagar, Moosarambagh, Hyderabad – 500 036.
**Phone: 9391046708, 7901240898**



**IN THE COURT OF THE 1ST JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT:: AT SECUNDERABAD**
**O.S.NO.50 OF 2023**

Between:
State Bank of India ...**Plaintiff**
AND
Spectrum Books & Stationery ...**Defendants**

TO
1. Spectrum Books & Stationery,Represented by its Partners, Sadhik Pasha & Rafiya Sultana,9-3-77 to 79, Keys Girls High School Road, After Traffic Police Station, Rezimental Bazar, Secunderabad- 500026.
2. Sadhik Pasha,S/o. Abdul Rasheed, Aged about 36 years, Occ: Business, 9-3-77 to 79, Keys Girls High School Road, After Traffic Police Station, Rezimental Bazar, Secunderabad-500026.
3. Rafiya Sultana, W/o.Mohd. Javeed, Aged about 41 Years, Occ: Business, 9-3-77 to 79, Keys Girls High School Road, After Traffic Police Station, Rezimental Bazar, Secunderabad-500026. ...**Defendants**

**NOTICE**

That the above Named Plaintiff herein filed the above suit against you for recovery of Money and the case is posted to **04-01-2024.** Therefore you are hereby called upon to appear before the Hon'ble Court above mentioned on **04-01-2024 at 10.30 AM** either in person or through counsel, otherwise the above matter will be heard and decided as per law.

(By Order of the Hon'ble Court)
**M.A.KRISHNA RAO,**
Advocate
Shop No.20, Sri Dattasai Complex, RTC X Roads, Hyderabad.



**IN THE COURT OF THE III ADDL. DISTRICT & SESSIONS JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT KUKATPALLY.**
**G.O.P.NO. 27 OF 2023**

Between:
Smt. Dacha Preethika ..**Petitioner**
AND
All Concerned. .. **Respondent**

To
All Concerned

Please tale notice that the above-named petitioner i.e. Smt. Dacha Preethika has filed the above O.P., to grant permission to the Petitioner Smt. Dacha Preethika being the mother and natural Guardian of the minor child i.e. Baby Kovai Vaishnavi for alienate the Petition Schedule Property on behalf of her minor son Master Dacha Yuvan Surya, U/s.8 of the Hindu Minority and Guardianship Act, 1956. The case is posted to 10-01-2024 for appearance and to raise any objections to the case. If any person/persons having any objection or right or claim for granting permission, may appear in this court either in person or through an Advocate duly instructed on 10-01-2024 at 10.30 a.m. If you fail to appear before the court on the said date and time, the matter will be heard and decided exparte on merits.

All that ground floor and first floor of Eastern portion f House No.3-3-94/1/R & NR on Plot No. 16, Sy.No.12,43,45 to 51, ground floor built up area of 1367.5 Sq.fts., (Shops) First floor 1461.5 SFt., admeasuring 240.0 Sq,Yards., out of 480.0 sq.Yards., situated at Baghameeri Village, Rajendra nagar Mandal, R.R. District, is bounded by: NORTH: 20 Wide Road; SOUTH: Part of House of Srikanth; EAST:20 Wide Road; WEST:Neighbours house.

//BY ORDER OF THE COURT//
**V. MANOJ KUMAR**
ADVOCATE
H.No. 2-4-36/E, PLOT No.12, ROAD No.9, NEW NAGOLE COLONY, HYDERABAD
**MOBILE No. 9948098503, 8639336710**

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కోట్ల శ్రీనివాస్



మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కోట్ల శ్రీనివాస్

**సైదాబాద్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేగా విజయం సాధించిన మల్‌రెడ్డి రంగారెడ్డికి టిపిసిసి కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో ఇందిరమ్మ పాలన తేనుందన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ సెల్ కన్వీనర్ బోనగిరి చంద్రశేఖర్, యువజన నాయకులు కోట్ల లడ్డు పటేల్, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కార్యాచరణపై కొత్తపేట డివిజన్ బిజెపి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** కొత్తపేట డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం 5 గంటలకు భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు బిజెపి కొత్తపేట డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు ఎల్బీనగర్ బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. శాసనసభ ఎన్నికలలో జరిగిన విషయాల గురించి పూర్తిస్థాయిలో చర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి శక్తి కేంద్రాల ఇన్చార్జీలు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాళ్లు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఉత్సవాలు మత సామరస్యాన్ని పెంపొందిస్తాయి : ఎమ్మెల్యే బలాల



ఎమ్మెల్యే బలాలను సన్మానిస్తున్న నక్క రాజేష్ తదిరతులు

**మలక్‌పేట,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** ఉత్సవాలు మతసామరస్యాన్ని పెంపొందిస్తాయని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మలక్‌పేట జిహెచ్‌ఎంసి ట్రాన్స్‌పోర్టు విభాగం కార్యాలయంలో యూనియన్ నాయకుడు నక్క రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలకు ఎమ్మెల్యే బలాల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుతవాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్రార్, సైపుద్దీన్‌షఫీ, అలీం, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదు : కార్పొరేటర్ బండారు శ్రీవాణి



పారిశుధ్య అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు

**రామంతాపూర్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం రామంతాపూర్ వార్డు కార్యాలయంలో శానిటేషన్ డిఇ చందన, శానిటరీ సూపర్‌వైజర్ కె.సుదర్శన్, పలువురు కాలనీవాసులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీవాణి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో పారిశుధ్య సమస్యలపై ఫిర్యాదులు వస్తున్నాయని, రోడ్లపై ఎక్కడ చెత్తాచెదారం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలనుంచి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, ఇక నుంచి ప్రతి పది రోజులకు ఒకసారి సమీక్ష చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీసంఘాల నేతలు, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సత్కరిస్తున్న డివిజన్ బిఆర్‌ఎస్ నేతలు, నాయకులు

**ఉప్పల్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ డివిజన్ సీనియర్ నేతలు ఆకుల మహేందర్, జెట్ట కిషోర్, ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, కుదుముల ప్రదీప్‌రెడ్డి,సుక్క కిరణ్, నిరంజన్‌చారి, మంద చంద్రశేఖర్ తదితరుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజల కోసం పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. అనంతరం బండారి జగన్‌రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్‌ఎస్ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడి పూజ



రామంతాపూర్‌లో నిర్వహించిన అయ్యప్ప మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, గంధం జ్యోష్ణ తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 8 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, మాజీ ఎంబిసి చైర్మన్ తాదూరి శ్రీనివాస్, పలువురు పార్టీ నేతలు పాల్గొని పూజలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అధ్యాత్మికతను పెంపొందించేందుకు అయ్యప్ప పూజలు ఎంతో ఉపయోగపడుతాయని, ఎంతో దీక్షతో చేసే అయ్యప్ప పూజలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అయ్యప్ప పూజను నిర్వహించిన గంధం జ్యోష్ణ నాగేశ్వర్‌రావు దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యే బిఎల్‌ఆర్‌కు పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న జోనన్ కమీషనర్ పంకజ

**తుర్కయంజాల్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూరు క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్‌గౌడ్, మల్లెల అశోక్, టిడిపి నాయకులు గుండ్లపల్లి మురళీధర్‌గౌడ్, మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్‌పాషా, దేవరకొండ బాలయ్య, కావూరి రవి శేఖర్,రాజు నాయక్, రాజకుమార్, నరేందర్, వినోద్, భాస్కర్, పాండు, శంకర్, సర్దార్, మల్లెల బాలరాజ్ తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేసారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జోనల్ కమిషనర్ పంకజ



ఎమ్మెల్యే బిఎల్‌ఆర్‌కు పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న జోనన్ కమీషనర్ పంకజ

**నాచారం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** ఉప్పల్ ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన బండారి లక్ష్మారెడ్డిని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ, ఏఎంసీ ఆనంద్ తదితరులు బిఎల్‌ఆర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తధితరులు పాల్గొన్నారు.

## త్వరలో ప్రజాక్షేత్రంలోకి కెసిఆర్ : జిన్నారం



యశోద ఆసుపత్రి వద్ద జిన్నారం విఠల్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** కెసిఆర్ త్వరగా కోలుకొని త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారని చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డి పేర్కొన్నారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుని పరామర్శించడానికి శుక్రవారం యశోదా హాస్పిటల్‌కు వెళ్ళిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, స్పీకర్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డిలు కెసిఆర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు. త్వరగా కోలుకొని ప్రజల మధ్యకు వచ్చి ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని విట్టల్ రెడ్డి తెలిపారు.

## మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ మురళీధర్‌రెడ్డి



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అరవింద్‌కుమార్‌ను కలిసిన మురళీధర్‌రెడ్డి

**హయత్‌నగర్, డిసెంబరు 8 ప్రభాతవార్త:** తెలంగాణ మంత్రి వర్గంలో చోటు దక్కించుకున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవెలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌ని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ చల్లూరి మురళీధర్‌రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో తొలిసారి కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడడం, రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి స్థానం లభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మంత్రిగా మరింత మంచిపేరు సాధించాలని మురళీధర్‌రెడ్డి ఆకాక్షించారు.

## చనిపోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన సిపి డి.ఎస్ చౌహాన్



చనిపోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనర్ డి.ఎస్ చౌహాన్..

**నేరెడ్‌మెట్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** రాచకొండ పోలిస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో పనిచేస్తూ మృతి చెందిన పోలీసు కుటుంబాలకు శుక్రవారం నేరెడ్‌మెట్ వాయుపురిలోని పోలిస్ కమీషనరేట్ కార్యాలయంలో రాచకొండ పోలిస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్ భద్రత, ఎక్స్ గ్రేషియా చెక్కులను అందించారు. కమీషనరేట్ పరిధిలోని కీసర పోలిస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్, నారాయణపూర్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో పనిచేస్తున్న కానిస్టేబుల్ అశోక్, మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వినోద్‌కుమార్‌ల కుటుంబాలకు భద్రత నుండి రావాల్సిన చెక్కులను శుక్రవారం ఆయన చేతులమీదుగా అందించారు. కీసర పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసే శ్రీనివాస్‌కుటుంబానికి రూ.6,80,951, నారాయణపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న కానిస్టేబుల్ అశోక్ కుటుంబానికి 7,39,100, మల్కాజిగిరి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న వినోద్‌కుమార్ కుటుం బానికి రూ.7,92,440లను అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం ఎంతో భాద్యతతో కూడిందని, వాటిలో ఉన్న ఇబ్బందులు, ఒడిదుడుకులను అధిగమించి పనిచేసే యోధుడే ఒక మంచి పోలీసని తెలిపారు. అంతేకాకుండా మరణించిన పోలీసు కుటుంబాలకు చెందిన వారికి త్వరగా పెన్షన్‌తో పాటు ఉద్యోగం వచ్చేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసిపి అడ్మిన్ శ్రీనివాస్ రెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు భద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కార్పొరేటర్ పన్నాల



జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పన్నాల

**నాచారం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** మల్లాపూర్ డివిజన్‌లో కొనసాగుతున్న పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కార్పొరేటర్ వార్డు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ డిఈ రూప, ఏఈ స్రవంతితో సమావేశాన్ని నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతిపాదిత అభివృద్ధి పనులను సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : చిలుక



ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి పుష్పగుచ్ఛవం అందజేస్తున్న ఉపేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుంచి ఘనవిజయం సాధించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిలుక మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పాలన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, పెద్దవూర సైదులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రేపు కార్తీక వన భోజనాలు

**వనస్థలిపురం, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** వనస్థలిపురం సచివాలయనగర్‌లోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వనస్థలిపురం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు తడకమళ్ల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి విట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా రమాసహిత సత్య నారాయణ స్వామి వ్రతాలు, వనభోజనాలతోపాటు తదితర కార్యక్రమాలు నిర్వహించనునానరు. అర్యవైశ్య సోదరులు కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ ఛైర్మన్ వేముల జయరాములు, అల్లాడి లక్ష్మినారాయణ, గుంతా వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డిఅన్నారంలో కార్మికులకు కిట్లను పంపిణీ



కార్మికులకు కిట్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి పారిశుధ్య కార్మికులకు కిట్‌బ్యాగ్‌లను గడ్డిఅన్నారం డివిజన్ జిహెచ్‌ఎంసి పారిశుధ్య కార్మికులకు అవసరమైన మాస్క్, గ్లోవ్స్, రైన్ కోర్ట్, సబ్బులు, ఆయిల్ కిట్స్‌ను కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం విషయంలో జవాన్, ఎస్‌ఎఫ్‌ఎలు ఎప్పటికప్పుడు ప్రజలనుంచి వస్తున్న ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. పారిశుద్ధ నిర్వాహన పనుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి జవాన్ యాదగిరి, ఎస్‌ఎఫ్‌ఐ పాండు, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక మాసం పూజలు



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**ఎల్‌బినగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** ఆర్కేపురం డివిజన్‌లోని ఇన్‌కమ్‌టాక్స్ కాలనీలో ఇన్‌కామ్‌టాక్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్వర్యంలో కార్తీకమాసం సందర్భంగా అశ్వతలక్ష్మినారాయణ స్వరూపం రావిచెట్టు, వేపచెట్టుకు కల్యాణ మహోత్సవం నిర్వహించారు. వనభోజనాలు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయం నిర్వాహకుడు మునిపల్లి శ్రీనివాస్, కాలనీ ప్రెసిడెంట్ రాజాశ్రీ రామరావు, సొసైటీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఉమెన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ అన్నపూర్ణ, వైస్‌ప్రెసిడెంట్ నీలిమ, సెక్రటరీ రాధా, రామస్వామి, వెంకటరమణ, ఉదయభాను, భాస్కర్, రామ్మోహన్, సాంబశివరావు, ఉషా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకోవాలి: ఎమ్మెల్యే సబితారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ముఖ్యమంత్రి, బిఆర్‌ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు త్వరగా కోలుకోవాలని రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. తన నివాసంలో కాలుజారి కిందపడి కాలికి గాయమవ్వడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కెసిఆర్‌ను ఆమె శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఆమె అక్కడి డాక్టర్లతో మాట్లాడి కెసిఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సబితా ఇంద్రారెడ్డి కెసిఆర్ కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడారు. ఆ తరా వ్త ఆమె మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజల ఆశీస్సులతో కెసిఆర్ త్వరితగతిన కోలుకుంటారని అన్నారు.

## పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించాలి : అసోసియేషన్ అధ్యక్షుడు భరత్‌రెడ్డి



సమావేశంలో ప్రసంగిస్తున్న అధ్యక్షుడు భరత్‌రెడ్డి

**మలక్‌పేట, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** పెన్షనర్స్ ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.భరత్‌రెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేట సలీంనగర్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షనర్స్ కూడా ప్రభుత్వంలో ఒక భాగమని, సుదీర్ఘకాలం ప్రభుత వ్వంలోని వివిధ విభాగాలలో సేవలందించిన పెన్షనర్స్ పెన్షన్‌కోసం ఎదురుచూసే పరిస్థితి పునరావృత ం కాకుండా, అదే విధంగా అన్ని సేవలను అందించేవిధంగా నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సిఎంగా పదవీ బాధ్యతలు తీసుకున్న రేవంత్‌రెడ్డికి అసోసియేషన్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వినయ్‌కుమార్, కోశాధికారి ప్రసాదరావు, మదన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ ఎస్‌బిఆర్ కాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభం : మేయర్ పారిజాత



రోడ్డు పనులు ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

**సరూర్‌నగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ ఎస్‌బిఆర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె డిఇఇ జ్యోతిరెడ్డి, ఎఇఇ వినీల్‌గౌడ్‌లతో మాట్లాడి రోడ్డు నిర్మాణంలో నాణ్యత ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ నాయకుడు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## కెసిఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు



కెసిఆర్ త్వరగా కోలుకోవాలని పూజలు నిర్వహిస్తున్న అరవిందశర్మ

**ఎల్‌బినగర్, డిసెంబర్ 8 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ త్వరగా కోలుకోవాలని కోరుతూ మహేశ్వరం నియోజకవర్గ బిఆర్‌ఎస్ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవిందశర్మ ఆధ్వర్యంలో ఆర్కేపురంలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరవిందశర్మ మాట్లాడుతూ గజ్వేల్‌లోని తన ఫామ్‌హౌస్‌లో బాత్ రూమ్‌లో కాలుజారి కిందపడి గాయమై యశోద ఆసుపత్రిలో చికిత్స తీసు కుంటున్నాడని, త్వరగా కోలుకొని ప్రజా సమస్యలపై పోరాటం చేస్తారన్నారు. మూడు కోట్ల తెలంగాణ ప్రజల దీవెనలు ఎల్లప్పుడూ కెసిఆర్‌కు ఉంటాయని అన్నారు. తెలంగాణ అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు కెసిఆర్‌ని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నాయకులు న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్, మురళీధర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, కంచర్ల శేఖర్, వల్లూరి రమేష్, బాలుశ్రీ, ముచ్చింతల జగన్, మహేందర్‌రెడ్డి, శ్రీరాములు, పబ్బు శేఖర్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.